

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త

## కలెక్టర్‌ని కలిసిన గునుకుల కిషోర్



**నెల్లూరు అర్బన్, జులై5 ,ప్రభాతవార్త** : నెల్లూరు జిల్లాకు కొత్తగా వచ్చిన కలెక్టర్ ఆనంద్ ఐఏఎస్‌ను మర్యాదపూర్వకంగా జనసేనపార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో కలిసి అభినందనలు తెలియజేశారు. గడిచిన ఐదు సంవత్సరాల వైసీపీ పరిపాలనలో మట్టి, ఇసుక, గ్రావెల్, అక్రమ రవాణా జరుగుతుందని ఎంతోమంది అధికారులకు తెలిపినా కూడా వినిపించుకునే పరిస్థితి లేకుండా పోయిందని తెలిపారు. జనసేనపార్టీ జి ల్లా ప్రధాన కార్యదర్శిగునుకుల కిషోర్‌తో కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, హేమచంద్ర యాదవ్, మనీష్, హరి, ఇషాక్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారాయణను కలిసిన కలెక్టర్



**నెల్లూరు, జులై 5, ప్రబాతవార్త – వైద్యం** జిల్లా నూతన కలెక్టర్‌గా ఓ ఆనంద్ బా ధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం రాష్ట్ర పురపాలక శాఖామంత్రి పొంగూరు నారాయణని కలెక్టర్ ఆనంద్చింతా రెడ్డిపాలెంలో ఉన్న నారాయణ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నారాయ ణకి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం జిల్లా అభివృద్ధి అంశాలపై ఇరువురు చర్చించారు.

## మంత్రి రామనారాయణ రెడ్డిని కలిసిన కలెక్టర్



**నెల్లూరు, జులై 5, ప్రబాతవార్త – వైద్యం** జిల్లా నూతన కలెక్టర్‌గా ఓ ఆనంద్ బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం నగరంలోని సంతపేటలో వున్న తెలుగుదేశం పార్టీ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి రామనారాయణ రెడ్డి నివాసంలో మంత్రిని కలెక్టర్ ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఆనం రామనారాయణ రెడ్డికి మొక్కని అందజేశారు. అనంతరం జిల్లా అభివృద్ధి అంశాలపై ఇరువురు చర్చించారు.

# ప్రజలకి తొలగిన భయం



**నెల్లూరు, జులై 5, ప్రబాతవార్త – వైద్యం** ప్రజలుకి వైసిపి అనే భయం తొలగిపోయిందని ఇక స్వేచ్ఛగా వ్యా పారస్తులు వ్యాపారాలు చేసుకోవచ్చని టిడిపి రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. శుక్రవారం నగరంలోని సంతపేటలో ఉన్న మంత్రి ఆనం క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర జిల్లా అభివృద్ధి పనులపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. సోమశిల డ్యాం వద్ద పలు సమస్యలు, ఓ ఆలయం కూడా డ్యామేజ్ అయిందని ఈ విషయాలను మంత్రి ఆనంతో చర్చించారన్నారు. ఇరిగేషన్ శాఖామంత్రిని ఆహ్వానించామని ఆయన వచ్చే శనివారం విజిట్‌కి వస్తామని చెప్పారన్నారు. ఆయన రాగానే ముగ్గురం కూర్చొని అభివృద్ధి కార్యక్రమాలపై చర్చిస్తామని తెలిపారు. గత ఐదేళ్లుగా నెల్లూరులో ప్రజలతో పాటు చిరు వ్యాపారులు, పెద్ద పెద్ద వ్యాపారులు సైతం చేసుకునేందుకు భయపడుతుండేవారన్నారు. ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. వ్యాపారస్తులంద రూ స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకోవచ్చని భరోసా కల్పించారు. అయితే నియమ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని కోరారు. ప్రధానంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గత ప్రభుత్వంలో నెల్లూరు, కడప జిల్లాలోని లే అవుట్‌లలో చాలా అక్రమాలు జరిగాయని, వెంటనే వాటిపైన ఎంక్వైరీ కమిటీ వేయాలని చెప్పారని, ఆ విధంగానే విచారణ కమిటీని వేశామన్నారు. ఈస్ట్ గోదావరిలో టిడిఎస్ బాండ్లలో చాలా అక్రమాలు జరిగాయని, వాటన్నింటిపైన కూడా సిఎం చంద్రబాబు విచారణ చేపట్టాలని ఆదేశించారని వాటికి కూడా ఎంక్వైరీ కమిటీలను వేయడం జరిగిందని, ఆ నివేదికలు వచ్చిన తరువాత వాటిపైన యాక్షన్ తీసుకోవడం జరుగుతుందన్నారు. త్వరలోనే బిల్డర్స్ అందరితో కలిసి సమావేశమై పలు విషయాలను చర్చిస్తామని చెప్పారు. బిల్డర్స్ మాత్రం ఎట్టి పరిస్థితిలో రూల్స్ అతిక్రమించవద్దని సూచించారు. ప్రజలందరూ ఒక భయంలో ఉండేవారని తెలుగుదేశం ప్రభుత్వం రాగానే భయాన్ని వీడి ప్రశాంతంగా ఉన్నారన్నారు. రాష్ట్ర ఖజానాలో ఒక్క పైసా లేదని, మున్సిపల్ శాఖలోనే రూ. 3,500 కోట్లు కలెక్షన్ ఉంటే మొత్తం సీఎఫ్ఎంఎస్‌కు తరలించారని అక్కడ కూడా పైసా లేదన్నారు. ఇలాంటి సమస్యలను త్వరలోనే అధిగమించి, రాష్ట్ర జిల్లా అబివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అందరి ఎమ్మెల్యేలతో సంప్రదించి మున్సిపాలిటీలు, నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులను చేపడుతామని మంత్రి నారాయణ తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌ను అభినందించిన కోవూరు ఎమ్మెల్యే



**కోవూరు, జూలై 5 ప్రభాతవార్త** : నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఓ. ఆనంద్‌ను శుక్రవారం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో అబినందించారు. ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, జెట్టి రాజగోపాల్‌రెడ్డి కృష్ణచైతన్య,, తదితరులు ఉన్నారు.

# నెక్లెస్ రోడ్డుని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తా



**నెల్లూరు, జులై 5, ప్రభాతవార్త – వైద్యం** స్వర్ణాల చెరువు ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డులను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి, నగర ప్రజలకు ఆహ్లాదాన్ని ఆనందాన్ని అందిస్తానని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. శుక్రవారం నగరం లోని స్వర్ణాలచెరువు, ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డును అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి నారాయణ పరిశీలించారు. 2014లో ప్రారంభించి ఆగిపోయిన పనులను త్వరలో పూర్తి చేస్తామని వెంటనే ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అధికారులకి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డులో ఎంతో పవిత్రమైన శ్రీ ఇరుకళలమ్మ అమ్మవారి ఆలయం ఉందన్నారు. ఆ ఉద్దేశ్యంతోనే టిడిపి ప్రభుత్వంలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. ఇంకా డెవలప్‌మెంట్ చేయాల్సింది చాలా ఉందన్నారు. సుమారు రూ. 24 కోట్లతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. నెక్లెస్ రోడ్డుని మొత్తం మూడు దశల్లో పూర్తి చేస్తామని అప్పుడే చెప్పడం జరిగిందన్నారు. ఇప్పుడు రూ. 30 కోట్లతో మొదటి దశను పూర్తి చేశామన్నారు. రెండో దశలో చెరువులో అనేక అభివృద్ధి పనులు చేయడం జరుగు తుందన్నారు. అదే విధంగా డీకేడబ్ల్యూ కళాశాల వెనుక పిల్లలకి వాటర్ స్పోర్ట్స్ పెట్టాలని ఒక ఎకరా స్థలం తీసుకున్నామన్నారు. అయితే ప్రభుత్వం మారడంతో అవన్నీ కూడా అగిపోయాయన్నారు. ఇలాంటి ప్రాజెక్టులకి సెంట్రల్ గవర్నమెంట్ కొంత ఫండ్స్ ఇస్తుందని తెలిపారు. రాష్ట్రం నుంచి నేను కేంద్రం నుంచి ఎంపి వేమిరెడ్డిలు నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామన్నారు. నెక్లెస్ రోడ్డులో లైట్లు, చెరువలో గుర్రపు డెక్క, పిచ్చి చెట్లను తొలగించేందుకు నిధులు మంజూరు చేయించేందుకు చర్యలు చేపడు తున్నామన్నారు. ఎందుకంటే రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉందని వైసిపి ప్రభుత్వంకి చురకలంటించారు. మున్సిపల్ శాఖలో రూ. 3500 కోట్లు ఉంటే అవి సీఎఫ్ఎంఎస్ పోవడంతో వాటిని ప్రభుత్వం ఖర్చు పెట్టేసిందన్నారు. రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రం సహాయం తీసుకుంటున్నారన్నారు. నేను మంత్రి అయిన 15 రోజుల నుంచి కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయితీలు, అర్బన్ అథారిటీలు, గ్రీన్ కార్పొరేషన్, టిడ్కో, స్వచ్ఛ ఆంధ్ర ఇవన్నీ కూడా నా ఆధ్వర్యంలో ఉన్నాయని వాటిల్లో ఎంత అమౌంట్ ఉందని ఎలా చేయాలన్న దానిపై అధికారులతో కలిసి సమీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఇవన్నీ కూడా మరో 15 నుంచి 20 రోజుల్లో ఓ కొలిక్కి వస్తాయని అప్పటి నుంచి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. నెల్లూరు నగర ప్రజలకి ఇచ్చిన మాటని త్వరలోనే నెరవేరుస్తానని పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తానని నారాయణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పిటిసి విజేతి రెడ్డి, మాజీ మేయర్ భాను శ్రీ, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, టిడిపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఆర్చరీ పోటీలకు డాక్టర్ కిషోర్స్ రత్నం విద్యార్థులు ఎంపిక



**నెల్లూరు, జులై5 ప్రభాతవార్త–విద్య** రాష్ట్ర ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి అర్చరీ పోటీల్లో అండర్–13 కాంపౌండ్ విభాగంలో నగరంలోని స్థానిక డాక్టర్ కిషోర్స్ ర్నతం మెడికల్ ఒలింపియాడ్ విద్యార్థిని కె.జనని, ఇడియన్ రౌండ్‌లో కె.మోక్ష లు విజేతలుగా నిలిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక పాఠశాలలో విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల జిఎం రామూర్తి నాయుడు మాట్లాడుతు తమ విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావటం సంతోషకం̆మన్నారు. వీరు భవిష్యత్‌లో కూడా విజయసాయి సొంతం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావటం పట్ల తమ విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ కె.కృష్ణకిషోర్, వాసంతి కిషోర్‌లు అబినందనలను తెలిపారన్నారు. ఈ కార కృక్రమంలో అజయ్‌సింగ్, ప్రిన్సిపాల్ మణిమాల, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆనంద్‌ను కలిసి అభినందనలు తెలిపిన కావలి ఎమ్మెల్యే కావ్య



**కావలి, జులై 5 ప్రభాతవార్త** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆనంద్‌ను శుక్రవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి (కావ్య కృష్ణారెడ్డి) కలిసి పూలబొకె అందజేసి అభినందనలు తెలిపారు. నెల్లూరులోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఆనంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం కావలి నియోజకవర్గంలోని పలు సమస్యల్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.

## రావూస్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**నెల్లూరు, జులై5 ప్రభాతవార్త–విద్య** నగరంలోని స్థానిక రావూస్ ఇన్సిట్యూట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రావూస్ విద్యాసంస్థల డైరెక్టర్ వై.కోటేశ్వరరావు మేనేజింగ్ డైరెక్టర్ వై.శివసంకేత్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. తమ కళాశాలలు జిల్లాలోని మరే ఇతర విద్యాసంస్థలకు సాధ్యం కాని విధంగా విద్యార్థులకు విద్యను అందించటంతోపాటూ వారికి ఉపాది అవకాశాలు కూడా కల్పించడం జరుగుతుందన్నారు. అనుభవనం కలిగిన అధ్యాపకుల బృందం ఉండటం చేత అన్నీ పరీక్షల్లో తమ విద్యార్థులు యూనివర్శిటీ టాపర్స్‌గా రావటం జరుగుతుందన్నారు. అలాగే విద్యార్థులకు మరిన్ని ఉపాది అవకాశాలను కల్పిచేందుకు అనేక ఎన్ఎంసి కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నామని, భవిష్యత్‌లో మరిన్ని జాబ్‌మేళాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికేట్స్, జ్ఞాపికలను అందజేవారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యాసంస్థల సిఈఓ ఎన్.శివారెడ్డి, ప్రిన్సిపాల్ ఉదయ్‌కిరణ్, సిబ్బంది సురేష్, మస్తాన్ షరీఫ్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## జోష్ నింపిన జగన్ పర్యటన : మాజీ మంత్రి కాకాణి



**నెల్లూరు రూరల్, జులై 5, ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన వైకాపా నాయకులు, కార్యకర్తలలో జోష్ నింపింది నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలో చంద్రబాబు ప్రభుత్వం లెకి ధోరణిని అవలంబించిందని ఆరోపించారు. చంద్రబాబు ప్రభుత్వం జగన్ పర్యటనకు జనాలు రాకుండా నిరోధించడంలో పెట్టిన దృష్టి, మాజీ ముఖ్యమంత్రి భద్రతలో పెట్టలేదని అన్నారు. జులై 4వ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటనను ఖరారు చేశారు. వైసిపి జిల్లా నాయకులందరూ భద్రత దృష్ట్యా పోలస్ పెరేడ్ గ్రౌండ్ హెలిప్యాడ్‌ను ఎంపిక చేశారన్నారు. పోలీసు యంత్రాంగం అనుమతులు ఇవ్వకుండా, కాలాయాపన చేసిందని తెలిపారు. చివరకు పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లోని హెలిప్యాడ్‌కు అనుమతులు నిరాకరించారన్నారు. ప్రత్యామ్నాయంగా కనుపర్తిపాడు జిల్లా పరిషత్ హెలిప్యాడ్‌ను పరిశీలించి, అనుమతులు కోరగా, అతి కష్టం మీద అనుమతులు ఇచ్చారని తెలిపారు. పోలీసులు జనాన్ని జగన్ పర్యటనలో పాల్గొన్నకుండా అడుగడుగున నియంత్రించారు. అయినా వేలాదిగా జనం జగ్మోహన్ రెడ్డి కోసం వచ్చారని తెలిపారు. పోలీసులు కంట్రోల్ చేయలేనంత జనం జగన్మోహన్ రెడ్డి పర్యటనకు రావడంతో నామమాత్రంగా ఉన్న పోలీస్ యంత్రాంగం జనాన్ని నియంత్రించడంలో వైఫల్యం చెందారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి జనాధరణను చూసి, భద్రత కల్పించలేక జైలు సూపరింటెండెంట్ ములాఖత్‌ను రద్దు చేస్తున్నామని చివరి నిమిషాల్లో తెలియజేశారు జైళ్ల శాఖ నియమ నిబంధనల ప్రకారం జగన్మోహన్ రెడ్డి ములాఖత్‌కు అనుమతులు ఇచ్చారు. ములాఖాత్‌కు అనుమతి లేదని జైలు దగ్గరికి వెళ్లకుండా జగన్మోహన్ రెడ్డిని హెలిఫ్యాడ్ వద్ద ఆపేందుకు ప్రయత్నాలు చేశారు. జగన్మోహన్ రెడ్డి కోసం వచ్చిన వేలాది మంది జనాన్ని చూసి, పోలీసులు సైతం వెనుకకు తగ్గిన పరిస్థితి. చివరి నిమిషంలో ములాఖాత్‌కు అనుమతించిన జైళ్ల శాఖ, ప్రెస్ మీట్ పై కొన్ని ఏలిక పాములు లేచి అడాయి. వాటిని పట్టించుకోవల్సిన అవసరం లేదన్నారు. తెలుగుదేశం పార్టీ ఈవీఎంలను రిగ్గింగ్ చేస్తుంటే, పిన్నెల్లి అడ్డుకున్నారని జగన్మోహన్ రెడ్డి మాట్లాడారు. ఈవియం కేసులో పిన్నెలికి హైకోర్టు బెయిల్‌మంజూరు చేసింది. రామకృష్ణారెడ్డి పై పోలీసులు పెట్టిన అక్రమ కేసు, హత్యాయత్నం కేసులో నేడు జైల్లో ఉన్నారు. ఈవెన్ ధ్వంసం కేసులో ఏం జరిగిందో సాక్ష్యధారాలు ఉన్నాయి. జైళ్లకు, కేసులకు భయపడడం ప్రజలకు అండగా నిలబడతాం. అధికారం వచ్చిన నెల రోజుల్లోపే వైసిపికి సంబంధించిన నాయకుల పై, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడం, వారిపై దాడులు చేయడం తెలుగుదేశం ప్రభుత్వానికి మామూలు మొదలు వింటున్నారు. మేము దాడులు చేస్తాం. మీరు ప్రతిఘటించకూడదని తెలుగుదేశం నాయకులు చెప్పదల్చారా అందుకే జగన్మోహన్ రెడ్డి మాటలను వక్రీకరిస్తున్నారా.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారిపై దాడులు చేస్తే ప్రతిఘటన తీవ్రంగా ఉంటుంది. ప్రజల్లో చెక్కుచెదరని ఆదరణ ఉందని నెల్లూరు పర్యటన నిరూపించింది. సమావేశంలో పాల్గొన్న శాసన మండలి సభ్యులు, వైసిపి జిల్లా పార్టీ అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, శాసన మండలి సభ్యులు మేరిగ మురళీధర్, మాజీ మంత్రివర్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ఉదయగిరి ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, నెల్లూరు నగర్ ఇన్చార్జి మహమ్మద్ ఖలీల్, మాజీ డైరీ కోఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ చిల్లకూరు సుదీర్‌రెడ్డి, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి డిపోను పరిశీలించిన ఆర్ఎం



**ఉదయగిరి, జులై5, ప్రభాతవార్త** నియోజకవర్గ పరిధిలోని ఉదయగిరి డిపోను కొత్తగా బాధ్యతలు స్వీకరించిన రీజనల్ మేనేజర్ జి.విజయ్‌కృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లా డుతూ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తామని ఎప్పటికప్పుడు బస్సులను ఆధునీకరిస్తూ ప్రతి రూట్లో బస్సు తిరిగే విధంగా సదుపా యాలను సమకూరుస్తామని తెలిపారు. అతిత్వరలోనే బెంగళూరుకు స్లీపర్ కోచ్ ఏర్పాటు చేస్తామని దానివల్ల ప్రయాణీకులకు సుఖవంతమైన ప్రయా ణం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా విలేకర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ కావలి, కడప పునరుద్ధరిం చడానికి, తెలంగాణాకు మరిన్ని సర్వీసులు నడపడానికి ఆలోచిస్తామని తెలిపారు. త్వరలోనే నెల్లూరు డివిజన్‌కు 110 కొత్త బస్సులు వస్తున్నాయని డిపోల అవసరాలను బట్టి ఆయా డిపోలకు బస్సులను కేటాయించడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి డిపో మేనేజర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయం భూములు వేలం

**చేజర్ల జులై 5 ప్రభాతవార్త** : మండలకేంద్రమైన చేజర్లలో ఉన్నటువంటి నీలకంఠేశ్వరస్వామి, చెన్నకేశవస్వామి భూములను శుక్రవారం దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం పాట నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ఇఒ వరప్రసాద్ ఆధ్వర్యంలో రైతులు వేలం పాటలో పాల్గోనడం జరిగింది. వేలం పాటలో నీల కంఠేశ్వరస్వామి ఆలయ భూములు 2 లక్షాల 20 వేలకు, అలాగే చెన్నకేశవస్వామి ఆలయ భూములను 2 లక్షలా 19 వేలా 5 వందలు వేలం పాటలో రైతులు దక్కించుకున్నారు. గత ఏడాదికంటే ఈ ఏడాది ఆలయ భూములు వేలం పాటలో ఆదాయం పెరిగిందని అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రావి లక్ష్మీనరసారెడ్డి, ప్రత్యేకాధికారి, ఆలయ ఇఒ చిట్టిబాబు, రైతులు పాల్గోన్నారు.

## మైనర్ బాలికపై సవతి తండ్రి అత్యాచారం



**నెల్లూరు క్రైం, జులై 5, ప్రభాతవార్త** తండ్రి స్థానంలో ఉన్న ఓ ప్రబుద్ధుడు కూతురు వరసయ్యే మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ సంఘటనలో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటన సంవత్సర వివరాలను శుక్రవారం ఉమేష్ చంద్ర సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నెల్లూరు రూరల్ ఇన్చార్జి డిఎస్పి శ్రీనివాస రెడ్డి వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల మేరకు తోటపల్లి గూడూరు మండలం వెంకన్నపాలెం గ్రామానికి చెందిన పట్టపు శాంతి తన మొదటి భర్తతో విభేదాల కారణంగా దూరంగా ఉంటూ జీవనం సాగిస్తోంది. ఈమెకు ఒక కుమారుడు ఒక కుమార్తె. ఈ క్రమంలో ప్రకాశం జిల్లా కనిగిరి మండలం బల్లిపల్లి చెందిన కొమ్మి మల్లికార్జునతో పరిచయం ఏర్పడడంతో ఇద్దరు సహజీవనం చేస్తున్నారు. గత నెల రోజులుగా వీరిద్దరి మధ్య విభేదాలు వచ్చి మల్లికార్జునను ఆమె దూరంపెట్టారు. దీంతో కక్ష పెంచుకున్న మల్లికార్జున మండలంలోని మహాలక్ష్మీపురంలో గురుకుల విద్యాయ లంలో చదువుకుంటున్న శాంతి కుమార్తె అయిన మైనర్ బాలికను గత నెల 29వ తేది పాఠశాల నుండి మాయ మాటలు చెప్పి తీసుకెళ్లాడు. ఆ బాలికను తమ వెంట మోటార్ సైకిల్ పై కనిగిరి మండలంలోని అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి బాలికపై పలుమార్లు అత్యాచారానికి ఒడికట్టాడు. విద్యాలయంలో బాలిక విష యాన్ని తెలుసుకున్న శాంతి వెంటనే తోటపల్లి గూడూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో తప్పి పోయిన కేసు కింద నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. నిందితుడు మల్లికార్జునను పోలీసులు అదుపులోకి తీసుకొని బాలికను తల్లి వద్దకు చేర్చారు. ఈ కేసులో ప్రతిభ చూపిన కృష్ణపట్నం పోర్టు సిఐ వెంకట్ రెడ్డి, తీపి గూడూరు ఎస్ఐ ఎస్ఐ జంపాణి కుమార్, కానిస్టేబుల్ వి.శ్రీనివాసరావు, కానిస్టేబుళ్ల కృష్ణయ్య, నరేష్‌లను జిల్లా ఇన్చార్జిఎస్పిసౌజన్య అభినందించారు.

# నాడు సాఫ్ట్ వేర్ రంగానికి బీజం వేసింది చంద్రబాబే



**పొదలకూరు, జులై 5, ప్రభాతవార్త** నేడు సాఫ్ట్ వేర్ రంగంలో ఎంతో మంది స్థిరపడ్డారని నేడు ఆ రంగం అభివృద్ధి చెందడానికి ఇంత మంది అబివృద్ధికి, ఉపాధికి కారణం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు మండలంలోని జడ్పి ఉన్నత బాలికల పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఆయన స్టూడెంట్స్ కిట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సోమిరెడ్డి మాట్లాడుతూ కొడుకులు ఉద్యోగాలు చేస్తున్న ఇల్లు బాగుంటుందని అన్నారు. పొదలకూరు బాలికల పాఠశాలలో 730 మంది విద్యార్థులు ఉన్నారని 34 మంది టీచర్లు ఉన్నారని పెడుతోందని అన్నారు. వ్యవసాయం కూలి పనులు చేసి మమ్మల్ని చదివిస్తున్నారని అన్నారు. ఇక్కడి ఉపాధ్యాయుల జీతాలకు పెడుతోందని అన్నారు. విద్యార్థులందరూ కష్టపడి చదవాలని మీ తల్లిదండ్రుల కష్టం తెలుసా మీకు అని అన్నారు. ఇక్కడి ఉపాధ్యాయులు డైనింగ్ హాల్ కావాలని తనను అడిగారని 500 మంది ఒకే సారి భోజనం చేసే విధంగా డైలింగ్ డైనింగ్ హాల్ ఏర్పాటు చేస్తానని అన్నారు. ఎక్కువ మంది గిరిజనులు డ్రాప్స్ అవుతున్నారని కొద్ది మంది ఎస్సీలు కూడా డ్రాప్ అవుతున్నారని కొద్ది మంది ఎస్సీలు కూడా డ్రాప్ అవుట్ అవుతున్నారని అన్నారు. తాను దత్తత తీసుకున్న మల్లికార్జునపురం గ్రామంలో 27 మంది విద్యార్థులు డ్రాప్స్ అయితే అందులో 26 మంది గిరిజనులే ఉన్నారని అన్నారు. అక్కడి స్కూల్ పిల్లలందరికీ బట్టలు షాంపులు ఇచ్చామని వారిని శుభ్రంగా ఉండమని సూచించామనన్నారు. బాలికల పాఠశాలలో హాజరు తగ్గుతుందని తల్లిదండ్రులకు నచ్చ చెప్పి స్కూలుకు వచ్చేలా చేయాలని ఉపాధ్యాయులుని కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఈ సంవత్సరం నూటికి నూరు శాతం పదో తరగతిలో రిజల్ట్స్ వచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. ఏపీసి ఎంపిడివో టిడిపి నాయకులు తలచీరు మస్తాన్ బాబు బొద్దులూరు మల్లికార్జున నాయుడు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునంద విద్యార్థులు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతుల ప్రభుత్వ బాలికల వసతి గృహంలో న్యాయ విజ్ఞాన సదస్సు



**నెల్లూరు టౌన్, జులై5, ప్రభాతవార్త** : నెల్లూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే.వాణి ఆధ్వర్యంలో శుక్రవారం నెల్లూరు నగరంలోని పొదలకూరు రోడ్డులో ఉన్న విభిన్న ప్రతిభావంతుల ప్రభుత్వ బాలికల వసతి గృహం నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జడ్జి వాణి అక్కడ పిల్లల చదువుల గురించి, బాలికల గదులు, వసతి గృహంలో బాలికలకు అందుతున్న ఆహార పదార్థాల నాణ్యత, ప్రాంగణంలో పరిశుభ్రత, వాష్ రూములు, తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అలాగే పిల్లల సంరక్షణ కోసం 1098 యొక్క సేవలను గురించి వివరించారు. పిల్లలు క్రమశిక్షణతో మంచిగా చదువుకోవాలని, భవిష్యత్తులో మంచి ఉద్యోగస్తులుగా ఉండాలని, అందరికి సేవలు అందించాలని కోరారు. పిల్లలను పేరు పేరునా అక్కడ వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. మీకు గాని మీ దగ్గరలో ఉన్న వారికి ఎవరికైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చుని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ ఏ.కస్తూరి, సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ పీపీ వివాకు ఘన స్వాగతం పలికిన డీబీసీడబ్ల్యూఓ వెంకటయ్య



**నెల్లూరు టౌన్, జులై 5 , ప్రభా తవార్త :** జాతీయ సఫాయి కర్మ చారి కమీషన్ సభ్యులు డాక్టర్ పీపీ వివాను వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి వై.వెంక టయ్య శుక్రవారం ప్రకాశం జిల్లా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సరిహద్దులో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెంకటయ్య వివా కు శుభాకాంక్షలు తెలుపుతూ స్వాగతం పలికారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల పనితీరు, ఎస్సీ, ఎస్టీ వర్గాల ఆర్థిక, సామాజిక స్థితిగతులను తెలుసుకునేందుకు సఫాయి కర్మచారి కమీషన్ సభ్యులు డాక్టర్ వివా శనివారం మధ్యాహ్నం 12గంటలకు అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. సాయంత్రం 4గంటలకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, వెల్ఫేర్ డీడీ, డీఈఓ, జిల్లా కార్మికశాఖ అధికారి, వైద్యాధికారి లీడ్ బ్యాంక్ అధికారి, మున్సిపల్ అధికారులతో తిక్కన ప్రాంగణం లో సమావేశం అవుతారు. అనంతరం తిరుపతి చేరుకుంటారు.

## నేడు ప్రపంచ జునోసిస్ దినోత్సవం



**కోవూరు, జూలై 5 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాల ప్రాంగణంలో శనివారం ప్రపంచ జునోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కుక్కలకు ఉచిత రాబిస్ వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు, విడవలూరు మండలాలకు సంబంధించి పెంపుడు కుక్కల యాజమానులు ఈ ఉచిత రాబిస్ టీకాల కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా నెల్లూరు జిల్లా పరిధిలోని కొండాపురం మండలం చింతలదేవిలో ఉన్న మిశ్రమ పశు గణాభివృద్ధి క్షేత్రంలో ఈ నెల 18వ తేది ఉదయం 11 గంటలకు 65 ఒంగోలు జాతి పశువులను వేలం వేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని కోవూరు పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్‌పరిధిలోని రెండు మండలాలకు సంబంధించిన రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వేలంలో ఒంగోలు జాతికి సంబంధించి పాడి ఆవులు, పెయ్యలు, పెయ్యదూడలు, కోడెదూడలు, జాతీయ ఎద్దులను బహిరంగ వేలం వేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## జగన్ ఏమి విత్తుతావో ఆదే పండుతుంది



**ఉదయగిరి, జులై5, ప్రభాతవార్త:**తెలుగుదేశంపార్టీ క్రైస్తవ విభాగ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు డా.ఓబులాపురం దేవప్రసన్న మీడియాతో మాట్లాడుతూ జగన్ ఏమి విత్తుతావో ఆదే పండుతుంది అన్నావు,మరినీ ప్రభుత్వం ప్రారంభలోనే ఈ దుష్ట సాంప్రదాయానికి బీజం పడి అది పెద్దమానై సామాన్యులపై నాయకులపై అకృత్యాలు జరిగాయి.ఒకసారి నెమరువేసుకో అన్నారు.2014నుండి 2019వరకు ఇలాంటి సాంప్రదాయం లేదు,2019లోనే రాక్షస పాలనకు బీజం పడింది. బైబిల్ గలతీయులకు 6.7 ఏమి విత్తుతావో ఆ పంటనే కోయుదువు ఇది దేవుని స్క్రిప్ట్,కాబట్టి నీవు విత్తినదానికి ప్రతి ఫలాన్ని కోస్తున్నారు.పిన్నెలరామకృష్ణారెడ్డి దౌర్జన్యంగా బూతులోనికి వెళ్లి ఇవియంలను పగలగొట్టడం,అక్కడున్న ఏజెంట్లుపై దౌర్జన్యం చేయడం వారికి రక్తగాయాలవ్వడం సిసి ఫుటేజ్ ద్వారా ప్రపంచం అంతా చూశారు.ఇది రాష్ట్రవ్యాప్తంగా ఎలక్షన్ కోడ్ ఉన్న సమయంలో జరిగిన సంఘటన కాబట్టి తను చట్టపరంగా కోర్టు తీర్పుతో జైలుకు వెళ్లాడు.నీ ప్రభుత్వంలో ఇబ్బందులు పడని వారంటూ ఎవ్వరూ లేరని,అన్ని వర్గాలను సర్వనాశనం చేశావు.అందుకే దేవుడు నీకు స్క్రిప్ట్ రాశాడు.నెల్లూరు జైలుకు నువ్వు రావడానికి 2కీమీమేర స్వాగతం బ్యానర్లుకట్టారు.నివు శాశ్వతంగా జైలుకు వెళ్లడానికి రాష్ట్రంలో అన్ని జైల్ల దగ్గర స్వాగత బ్యానర్లు కట్టించుకో....పోలీసులకు వ్యతిరేకంగా నువ్వ మాట్లాడతాఉంటే దెయ్యం వేదాలు వల్లించినట్లుంది. 74సంవత్సరాలు వయస్సు గల ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడిని నీవు ఏకవచనంతో సంభోదించడం నీ ఆనాగరికతకు,నీ గర్వానికి అద్దం పటుతుంది.అందుకే ప్రతిపక్షహోదా కూడా లేకుండా నిన్ను 11కు పరిమతం చేసినా,నీలో మార్పు రాకపోతే నీ జీవితం జైలు తప్ప ముఖ్యమంత్రి కాలేవు,మణిపూర్‌లో క్రైస్తవులను ఊచకోత కోస్తున్నా నీ స్వలాభం కోసం ఒక మాటైనా ఖండించకపోవడం సిగ్గుచేటు.ఈ సంఘటనత నీవు క్రైస్తవున్ని అన్ని చెప్పుకునే అర్హాత కోల్పోయావు. క్రైస్తవులను నమ్మించడంలో అంత్యక్రీస్తును మించావు.లక్షణాలు నీలో బాహ్యాంగా కనపడుతున్నాయి. ఇకనైన లేదంటే మేము నిన్ను పూర్తిగా మార్చాల్చి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పేదల మన్ననలను అందుకుంటున్న మంత్రి నారాయణ



**నెల్లూరు, జులై 5, ప్రభాతవార్త - వైద్యం :** నగరంలోని 4వ డివిజన్ దీనదయాళ్ నగర్‌లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ శుక్రవారం ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా పెన్షన్ లబ్ధిదారుల ఇంటికెళ్లి నేరుగా వెళ్లి ఎం అవ్వా ఏం తాత పెన్షన్ టైంకి అందిందా అని లబ్ధిదారుల్ని నారాయణ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. మాకు 1వ తేది ఉదయం 6 గంటలకే పెన్షన్ అందిందయ్యా మా ఆశీస్సులు తీసుకొని నువ్వు చల్లగుండాలయ్యా అంటూ అవ్వా తాతలు మంత్రి నారాయణను దీవించారు. నీ పుణ్యమే మేమంతా బాగున్నాం అయ్యా అంటూ తమ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం స్థానికులు కొందరు సార్ మాకు వ్యాపారం చేసుకునేందుకు తోపుడు బండు కావాలని మరి కొందరు వృద్ధులు, వితంతువులు, వికలాంగులు కొత్త పెన్షన్లు మంజూరు చేయించాలని కోరారు. గత ఐదేళ్లుగా వైసిపి ప్రభుత్వం తమను పట్టించుకోలేదని మీరైనా మా సమస్యలన్నింటిని పరిష్కరించాలని మంత్రి నారాయణ ఎదుట మొర పెట్టుకున్నారు. వచ్చింది మన ప్రభుత్వమేనని మీరు అడిగినవన్నీ నెరవేరుస్తానని ప్రజలకి నారాయణ హామీ ఇచ్చారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పిటిసి ముప్పాళ్ల విజేత, నగరాధ్యక్షుడు మామిడాల మధు, రాజానాయుడు, టిడిపి ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడికిరాని విద్యార్థుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎమ్ఈఓ




**ఉదయగిరి, జులై5, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి షేక్.మస్తాన్‌వలి జిల్లా ఉన్నత పాఠశాల బిజ్జంపల్లి తనిఖీ చేసి నేను బడికి పోతా ర్యాలీ,ఐఇపి ప్యానెల్స్ ప్రారంభం,స్కూల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇంప్రూవ్మెంట్ పనుల పరిశీలన, బడికి రాని విద్యార్థుల ఇంటి వద్దకు వెళ్లి తలిదండ్రులకు కౌన్సిలింగ్,పీఎం పోషణ్ పోస్టర్ ఆవిష్కర ణ, మధ్యాహ్న భోజన పరిశీలన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ 6నుండి 14వయస్సు గల ప్రతి పిల్లవాడు బడిలోనే ఉండాలని,పాఠశాలలోఐఇపి ప్యానల్స్‌ను ప్రారంభించి బోధనలో ప్రతిరోజు ఐఇపి ప్యానల్స్ వినియోగిస్తూ ఉండాలని ఐఇపి ప్యానల్స్‌ను సుందరంగా అమర్చిన ప్రధానోపాధ్యాయులు షేక్.నాయబ్‌ను అభినందించారు.ఉపాధ్యాయులతో కలిసి కొత్తపల్లి గిరిజన కాలనీకి ఇంటింటికి వెళ్లి బడికి రాని విద్యార్థుల తల్లిదండ్రులకు పిల్లలు బడికి వచ్చే విధంగా కౌన్సిలింగ్ ఇచ్చి కేవలం చదువుకోవడం వల్లే మీ పిల్లలుఅన్ని విధాలుగా బాగుపడిఅభివృద్ధి చెందుతారని చెప్పారు. ప్రధానో పాధ్యాయులు నాయబ్‌రసూల్‌బాష,డబ్ల్యూఏ ఏడుకొండలు పాల్గొన్నారు.

# ఇసుక మాఫియా ఆగడాలను అరికట్టండి



**ఉదయగిరి, జులై5, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన ఉదయగిరిలో ఇసుక మాఫియా రెచ్చిపోతున్న సంబంధిత అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరించడం స్థానికులకు విస్మయానికి గురిచేస్తుంది.ఈ మధ్య కాలంలో అక్రమ రవాణా ఇసుక గురించి సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం ఇసుక మాఫియాకు అధికారులకు మధ్య లోపకారి ఒప్పందం జరిగినట్లు ప్రజలు బ ఎ ి ా ం ం ∩ ం ∩ ా న ే చర్చించుకుంటున్నారు.మండలకేంద్రంలోని అప సముద్రం మసీదుపల్లి తిరుమలాపురం గ్రామాల్లోని వాగుల్లో నుండి పర్యావరణ సమతుల్యాన్ని చెడగొడుతే రాబోయే తరానికి వాగులు అనేవి కనిపించకుండా చేస్తున్న ఇసుక మాఫియా మీద స్థానిక గ్రామస్తులు తమ ఊర్లలోకి రాకుండా ఎదిరించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అవినీతి అధికారులు అండదండలతోనే ఈ తతంగం జరుగుతుందని ఉన్నత అధికారులు కఠిన చర్యలు చేపట్టి గ్రామాల్లో ప్రశాంతత వాతావరణం ఉండే విధంగా గ్రామ వాతావరణాన్ని కాపాడాలని ఇసుక మాఫియా ఆడగాలను నిలువరించాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## వీధి కుక్కలకు రెండవ విడత రేబిస్ వ్యాక్సిన్



నెల్లూరు కార్పొరేషన్, జులై 5, ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ ల ఆదేశాల మేరకు పశు వైద్యాధికారి డాక్టర్ మదన్ మహోన్ పర్యవేక్షణలో నగరంలోని అన్ని డివిజనుల్లోని వీధి కుక్కలకు శుక్రవారం రెండవ విడత రేబిస్ వ్యాధి నిరోధక వ్యాక్సిన్ వేశారు.వీధి కుక్కల నియంత్రణకు నిరంతరం శస్త్ర చికిత్సల ప్రక్రియను నిర్వహిస్తున్నామని,కుక్కల బెడద అధికంగా ఉన్న ప్రాంతాల్లో స్థానిక సచివాయలంలో ఫిర్యాదులు అందించాలని డాక్టర్ సూచించారు.

## హత్య కేసులో నిందితుల అరెస్టు గంటల వ్యవధిలో కేసు ఛేదించిన పోలీసులు



నెల్లూరు క్రైం, జులై 5, ప్రభాతవార్త నగర శివారులోని రామకోటయ్య నగర్‌లో గురువారం జరిగిన హత్య కేసును నెల్లూరు పోలీసులు గంటల వ్యవధిలో చేరింది ఐదు మంది నిందితులను అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా అతని పై ఎస్పి సిహెచ్ సౌజన్య శుక్రవారం స్థానిక ఉమేష్ చంద్ర సమావేశం మందిరంలో చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆమె తెలిపిన సమాచారం మేరకు స్థానిక రామకోటయ్య నగరం చెందిన పూజారి చంద్రశేఖర్ వ్యక్తికి దేవానంద్ అనే మరో వ్యక్తితో కాలంగా గొడవలు ఉన్నాయి. ఈ క్రమంలో దేవానంద్ తన స్నేహితులైన శేఖర్ నిత్తిరాజ్ (23) మరికొందరితో కలిసి గత ఏడాది జూన్ నెలలో చంద్రశేఖర్ పై హత్యా ప్రయత్నం చేశారు. అప్పటి నుంచి ఈ గొడవలు మరింత తారా స్థాయికి చేరుకున్నాయి. తన పై హత్యా ప్రయత్నానికి బడిగట్టిన వారిపై ఎలాగైనా కక్ష్య తీర్చుకోవాలని చంద్రశేఖర్ అదను కోసం ఎదురుచూడసాగాడు. ఈ క్రమంలో స్థానిక పెట్రోల్ బంక్ సమీపంలో చంద్రశేఖర్ తన స్నేహితులైన సుమంత్, షేక్ రెహమాన్, చంద్రగిరి శ్రీనివాసులు, షేక్ అస్మిత్‌లతో కలిసి మధ్యం సేవిస్తుండగా షేక్ అప్రోజ్ అనే మరో యువకుడితో మాట్లాడుకుందామని నీతి రాజ్‌ను తామున్న చోటికి పిలిపించారు. అప్రోచ్‌తో కలిసి అక్కడికి వచ్చిన నీతి రాజుపై నిందితులైదుగురు కత్తులతో విచక్షణారహితంగా దాడి చేయడంతో తీవ్ర గాయాల పాలైన నీతి రాజ్ అక్కడికక్కడే మరణించారు. ఈ సంఘటన పై ప్రత్యేక దృష్టి పెట్టిన జిల్లా ఇన్చార్జి ఎస్పి గరుడు సుమిత్ సునీల్ ఆదేశాలతో నగర డిఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో పది ప్రత్యేక పోలీసు బృందాలను నిందితును పట్టుకునేందుకు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో నిందితులు ఐదుగురిని నెల్లూరులో అదుపులోకి తీసుకున్నారు. నిందితులు అందరిపై రౌడీ షీట్స్ ఓపెన్ చేయడంతో పాటు పీడి యాక్ట్ అమలు చేస్తామని అదనపు ఎస్పి తెలిపారు.

## కుక్కలకు యాంటి ర్యాబిస్ టీకా

చేజర్ల జులై 5 ప్రభాతవార్త : ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా మండల కేంద్రమైన చేజర్లలలోని పశువైద్యశాలలో శనివారం ఉదయం ఉచితంగా కుక్కలకు యాటి ర్యాబిస్ టీకా వేస్తున్నట్లు పి.రాజేష్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సందర్భంగా జంతువుల నుండి ముఖ్యమైన ర్యాబిస్ వ్యాధిని నివారించేందుకు ఈ వ్యాక్సిన్ కుక్కలకు వేస్తున్నట్లు తెలిపారు.పెంపుడు కుక్కల యజమానులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# రక్తదాన చరిత్రలో జాతీయ స్థాయిలో చరిత్ర సృష్టించిన కావలి ఐయంఎ : డాక్టర్లు



**కావలి, జులై 5 ప్రభాతవార్త :** ఐయంఎ జాతీయ స్థాయిలో డాక్టర్స్ డే రోజున రక్తదాన చరిత్రలో ప్రత్యేకతను కావలి ఐయంఎ చాటిచెప్పిందని, ఇది జాతీయ స్థాయిలో రికార్డు సృష్టించిందని కావలి ఐయంఎ అధ్యక్షుడు, మాజీ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కామంచి సుబ్బారావు, ఐయంఎ బాధ్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్‌లు తెలిపారు. కావలి డాక్టర్ ప్రభాకర్‌నాయుడు ఐయంఎ హాలులో శుక్రవారం సాయంత్రం విజయోత్సవ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడా కనీవినీ ఎరుగని రీతిలో ఒకే రోజులో 1210 యూనిట్ల రక్తాన్ని ఐయంఐ ఆధ్వర్యంలో సేకరించడం అరుదైన రికార్డు అన్నారు. జాతీయ స్థాయిలో ఏ ఐయంఎ శాఖ కూడా సాధించని ఘన విజయం కావలి ఐయంఎకి దక్కిందన్నారు. కావలి రెడ్‌క్రాస్ సొసైటీ బాధ్యులు వారికి వున్న అపార అనుభవంతో రక్తదాతలందరికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి రక్తం ఇచ్చేందుకు రక్తదాతలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించారన్నారు. వారికి ముందుగా ఐయంఎ ధన్యవాదాలు చెబుతుందన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఐయంఎ చేపట్టిన ఈ రక్తదాన కార్యక్రమానికి టీం సేవియర్స్ తమకు కొండంత అండగా నిలబడిందన్నారు. అలాగే కావలి పట్టణంలోని జనవిజ్ఞాన వేదిక, శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల, యుటిఎఫ్, అబ్దుల్ కలాం ట్రస్ట్, ముస్లిం మైనార్టీ, జాగో సంస్థ, మీ కోసం స్వచ్ఛంద సంస్థ, మువ్‌మెంట్ ఆఫ్ జస్టిస్,అభయం వంటి స్వచ్ఛంద సంస్థలు ఎనలేని సహాయ సహకారాలు అందించాయన్నారు. కావలి పట్టణంలోని క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్, వాకర్స్ అసోసియేషన్, పాన్ బ్రోకర్ అసోసియేషన్,మెడికల్, ఫ్యాన్సీ అసోసియేషన్, వాసవీ క్లబ్ సెవెన్ లైన్స్, ఇతర పలు వ్యాపార సంస్థలు, బ్యాంకులు,కళాశాలలు రక్తదాతలను సిద్దం చేయడంలో ఎంతో గొప్ప సహకారాన్ని అందించాయన్నారు. కావలి ఐయంఎ డాక్టర్లపై గల ప్రేమాభిమానం, గౌరవంతో తాము ఇచ్చిన పిలుపు మేరకు స్వచ్ఛందంగా ఒక ప్రభంజనంలా రక్తదాతలు తరలివచ్చి మెగా రక్తదాన శిబిరంలో డాక్టర్స్ డే రోజున రక్తదానం చేయడం చెప్పుకోదగ్గ విశేషమన్నారు.దాదాపు 1210 యూనిట్లు రక్తం సేకరించడం ఒక చరిత్ర అన్నారు. రక్తదాతలందరికి పేరుపేరున ధన్యవాదాలు చెబుతున్నామన్నారు. ఐయంఎ డాక్టర్లు అందరూ అత్యంత నిబద్దతతో, అంకితభావంతో అనుకున్న లక్ష్యాలు సాధించడం కోసం చేసిన దృడ సంకల్పం విజయాన్ని చేకూర్చిందన్నారు. ఈ సమావేశంలో ఐయంఎ కార్యదర్శి గోపికృష్ణ, కోశాధికారి టి.శివకుమార్, డాక్టర్ నళినిపద్మ, డాక్టర్ మనోహర్‌బాబు, ఐయంఎ డాక్టర్లు పాల్గొన్నారు. కొంతమందికి మెమోంటోలు అందజేశారు.

## తిరుమల పాదయాత్రకు సంఘీభావం



**బిట్రగుంట, జూలై 5 ప్రభాతవార్త :** ప్రకాశం జిల్లా పర్చూరు నియోజకవర్గానికి చెందిన దేవరపల్లి గ్రామ టిడిపి నేతలు రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వస్తే స్వగ్రామం నుండి తిరుమలకు పాదయాత్ర చేసి మొక్కుబడులు చెల్లిస్తామని వారు చేపట్టిన పాదయాత్ర కప్పరాళ్ళతిప్పకు చేరుకోగానే మండల టిడిపి కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు తన అనుచరులతో సంఘీభావంగా దగదర్తి మండలం వరకు వారితో కలిసి పాదయాత్ర చేశారు. పాదయాత్ర విజయవంతం చేసుకుని మొక్కుబడులు చెల్లించుకోవాలని ఆకాంక్షించారు.

## నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ



**బిట్రగుంట, జూలై 5 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బోగోలులో శుక్రవారం స్వర్గీయ అమర బచ్చు 6వ వర్ధంతిని పురస్కరించుకుని అమర బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ తరపున నిరుపేదలకు ట్రస్ట్ ట్రస్టీ బచ్చు కృష్ణకుమార్, సంధ్య దంపతులు దుప్పట్లు పంపిణీ చేశారు. అంతకుముందు స్వర్గీయ అమర బచ్చు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తన సోదరి అమర ఆశయాల మేరకు ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య, ఆధ్యాత్మిక, సామాజిక రంగాలకు కోట్లాది రూపాయలతో వివిధ ప్రాజెక్టులు చేపట్టడం జరిగిందన్నారు. ఇంకా కొన్ని ప్రాజెక్టులు నిర్మాణ దశలో వున్నాయని అవి పూర్తి చేసి ఆమె ఆశయాలను నెరవేరుస్తామన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు తన సహాయ సహకారాలు అందించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్ ఆనందసాగర్, సాయి సేవకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని కలిసిన సార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ



**కావలి రూరల్, జూలై 5 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గ శాసనసభ్యులుగా అఖండ మెజార్టీ సాధించిన దగుమాటి వెంకట కృష్ణారెడ్డి (కావ్య కృష్ణారెడ్డి)ని కావలిలో పనిచేసే సార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీలలో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అందించే పలు సేవలను ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి సంస్థ సభ్యులు వివరించారు.సహాయ సహకారాలు సార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థకు ఎల్లవేళలా వుంటాయని ఎమ్మెల్యే తెలిపారు. సార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## తటవర్తి రమేష్‌కు అభినందనలు తెలిపిన కండ్లగుంట, సిద్దు



**కావలి రూరల్, జూలై 5 ప్రభాతవార్త :** కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా తటవర్తి రమేష్ నూతనంగా ఎన్నికైన సందర్భంగా సోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు, కావలి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు సిద్దు శుక్రవారం కలిసి ఆయనను దుశ్శాలువతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా శ్రేయోభిలాషి తటవర్తి రమేష్ కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఎన్నిక కావడం చాలా సంతోషంగా వుందన్నారు. కావలి పట్టణంలో ఆర్యవైశ్యులు అధికంగా వున్నందున వారికి అండగా వుండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. సంఘానికి మా అండదండలు వుంటాయని తెలిపారు.

## రైతులు ఎఫ్‌పివోలో సభ్యత్వం తీసుకోండి



**అల్లూరు, జూలై 5 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం 10 వేల మంది రైతు ఉత్పత్పదారులను ఏర్పాటు చేయడానికి తీసుకున్న నిర్ణయం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో మొదటి ప్రయత్నంలో 250 మండలాలలో ఎఫ్‌పివోలు ఏర్పాటు చేయడం జరుగుతుందని గ్రీన్ ఫెడ్ ఫార్మర్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ సిఇవో పోలయ్య తెలిపారు. శుక్రవారం అల్లూరులోని కన్యకా పరమేశ్వరి మండపం వద్ద రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్‌పివో అంటే రైతు ఉత్పత్తిదారుల సంస్థ అని రైతులే స్వయంగా నిర్మాణం చేసుకునే సంస్థ అని తెలిపారు. ఈ సంస్థలో రైతులు ప్రమోటర్లుగా, డైరెక్టర్లుగా, షేర్ హోల్డర్లుగా వుంటారని తెలిపారు. ఈ ఎఫ్‌పివో ద్వారా సాగుకు అవసరమయ్యే విత్తనాలు, పురుగు మందులు, పనిముట్లను కంపెనీ నుంచి నేరుగా కొనుగోలు చేసి రైతులకు సరఫరా చేయవచ్చునని తెలిపారు. దీనివల్ల రైతుకు పెట్టుబడి ఖర్చు తగ్గడమే కాకుండా ఈ వ్యాపారం ద్వారా వచ్చిన లాభాలను ఎఫ్‌పివోలోని రైతులకు చెందుతాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుండి గోదాములు, శీతల గిడ్డింగులు, ప్రాసెసింగ్ యూనిట్ల కొరకు 35 శాతం నుండి 75 శాతం వరకు సబ్సిడీ అందజేస్తుందని తెలిపారు. రాబోయే రోజులలో వ్యక్తిగతంగా రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహాలు వుండవని ఎఫ్‌ఫివోల ద్వారా ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. కావున ఎఫ్‌పివోలో రైతులు సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఎఫ్‌పివో డైరెక్టర్లు డి.హరిప్రసాద్‌రెడ్డి, కె.అనిల్‌కుమార్, యం.రాఘయ్య, కె.రాజేంద్ర, జి.మల్లికార్జున, ఎస్.శ్రీనివాసులు, కె.శారదమ్మ, డి.శివశంకర్, డి.వెంకట రమణయ్య, జి.వెంకటేశ్వర్లు, టి.రవిబాబు, రైతులు పాల్గొన్నారు.

## నాగసూరి వనజ కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, జూలై 5 ప్రభాతవార్త :** దివంగత విశ్వోదయ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.ఆర్.కుమారస్వామి సతీమణి నాగసూరి వనజ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కావలి జనతాపేటలోని ఆమె నివాసానికి వెళ్లారు. కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. ఆమె కుమారుడు రంగధామ్‌తో ముచ్చటించారు. ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట బిజెపి, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## శరవేగంగా రాపూరు..గూడూరు రోడ్డు ప్యాచ్ పనులు



**రాపూరు, జూలై5ప్రభాతవార్త :** రాపూరు.. గూడూరు రోడ్డు ప్యాచ్ వర్క్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గతంలో ఈ రోడ్డు అంతాగుంతలమయమై వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా వుండేది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినవెంటనే సమస్య తీవ్రతను గుర్తించిన వెంకటగిరి శాసనసభ్యుడు కురుగోండ్ల రామకృష్ణ వెంటనే ఈ రోడ్డు మరమత్తుపనులు చేపట్టి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. దీంతోఅధికారులు యుద్ధ ప్రతిపాధికన ఈ రోడ్డు పనులు ప్రారంభించారు. దీంతో ఈ రోడ్డు మార్గాన ప్రయాణించేప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను గుర్తించి అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్డు మరమత్తులుచేయిస్తున్న ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణకు ధన్యవధాలు తెలుపుతున్నారు.

## పార్టీ జెండాలు మోసిన కార్యకర్తలను గుర్తించండి



**రాపూరు, జూలై5ప్రభాతవార్త :** రాష్టంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేందుకు పార్టీ జెండాలను మోసి కష్టపడిన కార్యకర్తలసేవలను గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత కల్పించాలని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణను కోరినట్లుతిరుపతి పార్లమెంట్ జిల్లా మైనార్టి ఉపాధ్యాక్షుడు షేక్ ముక్తియార్ తెలిపారు. శుక్రవారం ఆయన రాపూరులో మాట్లాడుతూ పార్టీకి మూలస్థంబాలు కార్యకర్తలే అని అటువంటి కార్యకర్తలు లేకుంటే పార్టీ మనుగడ కష్టమన్నారు.అటువంటి కార్యకర్తలను సోషల్ మీడియా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిఅవమానాలు పడి, చిరిగిన చొక్కాలతో పార్టీ జెండాలను వారి భుజాలపై మోయడం జరిగిందన్నారు. పార్టీ ఆధికారంలోకి వచ్చిన వెంటనే పార్టీ జెండాలు మోయని వారు,పార్టీ గడప తొక్కని వారు మెరిసే ఖద్దరు చొక్కాలువేసుకొని అన్ని తామే చేశామని ఎమ్మెల్యే గారి చుట్టూ తిరుగుతున్నారని వారిని దూరం పెట్టి అసలైన కార్యకర్తలకున్యాయం చేయాలని ఎమ్మెల్యేను కోరినట్లు ఆయన తెలిపారు.

## కోలహాలంగా భక్తులు మొక్కులు తీర్చుకున్నారు



**విడవలూరు,జూలై 5,ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నలమూలల జిల్లాల నుండి వేల సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని సముద్ర స్థానం చేశారు.గురువారం జరిగిన కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామి అమ్మవార్లను వీధి వీధినా భక్తులకు దర్శనమిస్తూ తెల్లవారుజామున సముద్ర స్థానం వేద పండితుల నడుమ జరిపించారు.భక్తుల వేల సంఖ్యలో పాల్గొని సముద్ర స్థానం చేసి వారి మొక్కులు తీర్చుకున్నారు.భక్తులకు అన్న ప్రసాదాలు ఉభయకర్తలుగా ఓజిలి కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు.భక్తులకు ఎలాంటి అవాంచగా జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.అదే విధంగా ఆవుల వాసు సైన్యంకూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉండి సేవ చేశారు.రాత్రి స్వామి అమ్మవార్లను తెప్పోత్సవం పై ఘనంగా పూజలు నిర్వహిస్తూ స్వామి అమ్మవార్లు భక్తులకు కోలహాలంగా దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉభయకర్తలు,ఆలయ నిర్వహణ అధికారి,గుమాస్తా వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది,పలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మట్టి పరీక్షలు వేగవంతం చేయాలి



**కోవూరు, జూలై 5 ప్రభాతవార్త :** కోవూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో వ్యవసాయ భూములకు సంబంధించి మట్టి నమూనా పరీక్షలు మరింత వేగవంతం చేసి శనివారం లోగా నూరుశాతం లక్ష్యం పూర్తయ్యేలా ఆయా మండలాల వ్యవసాయాధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాతఅన్నారు. కోవూరులోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో శుక్రవారం సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన మండల వ్యవసాయాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోవూరు సబ్ డివిజన్‌కు సంబంధించి 4325 శాంపిల్స్ తీయాలని లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటివరకు 2504 పరీక్షలు చేయడం జరిగిందన్నారు. మిగిలినవి శనివారం లోగా పూర్తి చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. మండల వ్యవసాయాధికారులు వారి వారి పరిధిలో ఉన్న రైతుభరోసా కేంద్రాలను తరచుగా తనిఖీ చేసి ఎరువులు , విత్తనాలు, పచ్చిరొట్ట విత్తనాలపై రైతులకు మరింత అవగాహన కల్పించేలా దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా కోవూరు నియోజకవర్గానికి సంబంధించి వ్యవసాయ ల్యాబ్ ఉందని, ఆయా మండలాల్లో ఉన్న రైతులకు అవగాహన కల్పించి అగ్రి ల్యాబ్ సేవలను ఉపయోగించుకునేలా చూడాలన్నారు. మండల వ్యవసాయాధికారులు ఇందిరావతి, శ్రీహరి, శ్రీధర్, కృష్ణయ్య, వ్యవసాయ ల్యాబ్ ఏవో మేరీ కమల, తదితరులు ఉన్నారు.

## ఆకట్టుకున్న భారీ ర్యాలీ



**కోవూరు, జూలై 5 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలను తల్లిదండ్రులు పూర్తిగా ఉపయోగించుకోవాలని, అదేవిధంగా బడి ఈడు కలిగిన పిల్లలు బడిలో ఉండాలనే నినాదంతో కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం కోవూరు పురవీధుల్లో ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. బడి ఈడు కలిగిన పిల్లలందరూ బడిలో ఉండాలే తప్ప పనిలో కాదని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు విద్యాపరమైన బ్యాగులు, షూలు, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో బలవర్ధకమైన పౌష్టికాహారం కూడా అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవు



**కోవూరు, జూలై 5 ప్రభాతవార్త :** ఇసుక అక్రమ రవాణాపై కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ వరుస తనిఖీలు చేస్తూ ఇటీవల జమ్మిపాలెంలో ఇసుక ట్రాక్టర్ పట్టుకుని, శుక్రవారం తెల్లవారుజామున ఇనమడుగు సెంటర్ వద్ద తనిఖీలు చేస్తున్న సమయంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకుని కేసు నమోదు చేశారు. ఈ మేరకు సీజ్ చేసిన టిప్పర్‌ను కోవూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుకకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పష్టమైన ఆదేశాలు రాలేదని, అప్పటివరకు ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే వారిలో చట్టపరమైన చర్యలు తీసుకుని కేసు నమోదు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## కరేడుకు నైట్ చార్ట్ బస్సు పాత పద్ధతిలోనే కొనసాగించాలి



**ఉలవపాడు, జూలై 5, ప్రభాతవార్త :** కరేడుకు నైట్ చార్ట్ బస్సు పాత పద్ధతిలో కొనసాగే విధంగా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ సభ్యులు మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. గత 40 సంవత్సరాల నుండి కరేడుకు నైట్ చార్ట్ బస్సు ఉండేదని, ఇటీవల రిటైర్మెంట్ అయిన కందుకూరు డిపో మేనేజర్ బస్సును తొలగించి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగించారని శ్రీనివాసులు తెలిపారు.గత 40 సంవత్సరాల నుండి కరేడులో నైట్ హార్ట్ బస్సు ఉండేదని, ఉదయాన్నే 4గంటలకు గ్రామస్తులు ఆ బస్సులో కూరగాయాలు తీసుకొని సింగరాయకొండ, కందుకూరు గ్రామాలకు వెళ్లి వ్యాపారం చేసుకుని జీవిస్తున్నటువంటి కొన్ని కుటుంబాలకు తీవ్ర ఇబ్బందిగ ఉందని తెలిపారు. అధికారులకు ఎన్ని సార్లు అర్జీలు సమర్పించుకున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి గతంలో వలె నైట్‌చార్ట్ బస్సులు కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

## దహన సంస్కారానికి కొల్లారెడ్డి సోదరులు వితరణ



**ఇనమడుగు(కోవూరు,) జూలై 5 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీ పరిధిలో నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన ఈగ రమణయ్య శుక్రవారం మృతిచెందారు. అసలే వారు నిరుపేదలు కావడంతో దహన సంస్కార కార్యక్రమాలను చేసేందుకు ఎవరూ ముందుకు రాలేదు. ఈ నేపథ్యంలో ఇనమడుగు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఆత్మ మాజీ చైర్మన్ కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి , ఎంపీటీసీ సభ్యులు కొల్లారెడ్డి సునీల్‌రెడ్డి, ఎర్రటపల్లి రవిరెడ్డిలు అంత్యక్రియలకు వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించి కార్యక్రమాలు కొనసాగేలా చొరవ తీసుకోవడం పట్ల గ్రామంలో కొల్లారెడ్డి సోదరులను ప్రతి ఒక్కరూ అభినందించారు.

## అద్దంకి నుండి తిరుమలకు పాదయాత్ర



**మనుబోలు, జూలై 5, ప్రభాతవార్త :** రాష్టంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, అద్దంకి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ గెలిచి మంత్రి కావాలని మొక్కుబడి తీర్చుకునేందుకు అద్దంకి నియోజకవర్గం జేపంగులూరు మండలం రేణంగివరం గ్రామానికి 32మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు తిరుమల పాదయాత్రకు బయలుదేరి వెళ్లారు. తెలుగుదేశం పార్టీ లీడరు బోరెడ్డి ఓబుల్‌రెడ్డి నేతృత్వంలో ఈనెల 1వ తేదీ వీళ్లంతా రేణింగవరం నుండి తిరుమలకు కాలి నడకన బయలుదేరారు. వెంకటేశ్వరస్వామి దయవల్ల రాష్టంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం, గొట్టిపాటి రవికుమార్ గెలిచి మంత్రి అయ్యారని మొక్కు చెల్లించుకునేందుకు ఈనెల 1వ తేదీ తిరుమలకు బయలుదేరినట్లు ఓబుల్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం మనుబోలు జాతీయ రహదారిపై తిరుమలకు వెళ్తూ ప్రభాతవార్తతో మాట్లాడారు. వెంకటేశ్వర్లు స్వామితో మాట్లాడి మొక్కులు చెల్లించుకుని తిరిగి మా గ్రామం వెళ్తామని ఓబుల్‌రెడ్డి తెలిపారు. ఆయన వెంట పార్టీ నాయకులు బండి కృష్ణారెడ్డి, అంబటి వెంకటరెడ్డి, భూమా బాలనాగిరెడ్డి, మోదుగుల తిరుమల, ఎన్.అంజమ్మ పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలకు రూప కల్ప ఏన్టీఆర్



**వెంకటాచలం జూలై 8 ప్రభాతవార్త :** విద్యా రంగములో గురుకుల పాఠశాలను తీసుకోని వచ్చిన వ్యక్తి ఏన్టీఆర్‌ని సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు,మండల పరిదిలో వెంకటాచలం మండల పరిషత్ కార్యలయంలో వెంకటాచలం మండలంలోని ప్రభుత్వ పాఠశాల 10వ తరగతిలో అత్యాదిక మార్కులు సాదించిన విద్యార్దులకు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆద్వర్యంలో సన్మానించి సత్కరించారు.అనంతరం సోమిరెడ్డి మాట్లడుతూ ప్రభుత్వ పాఠశాలు ప్రవేట్ పాఠశాలకు దీటుగా రాణించాలన్నారు.విద్యా రంగానికి ప్రభుత్వ పెద్దపీఠ వేయడం జరుగుతుందన్నారు.విద్యా కమిటిలతో ప్రదానోప్యాయదాయలతో స్దానిక గ్రామస్తులు కలిసి పాఠశాలను సదర్శించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.ప్రభుత్వ పాఠశాలో చదివి విద్యార్దులకు విద్యా విషయంలో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికీ తీసుకోని వస్తే సమస్యలను పరిష్కరిస్తామన్నారు.ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పోరాటాలలో ఎప్పుడు ముందు ఉంటుందన్నారు.విద్యార్దులు కష్టపడి చదివి ఉన్నత స్దాయికి చేరుకోవాలని సూచించారు.మెదటి స్దానంలో నిలిచిన విద్యార్దులకు ప్రశ్నంచ పత్రం మోడల్‌ను అందజేసి సన్మానించారు.ఈకార్యక్రమూలో తహశీల్దార్ పూర్ణచంద్రరావు,విద్యాశాఖదికారి మదుసూదన్,నాయకులు నాగేంద్ర రాజా యాదవ్ బోమ్మి సురేంద్ర,మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## అల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కూటమి నేతలు



**అల్లూరు, జూలై 5 ప్రభాతవార్త :** అల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిని ఎన్డీఏ కూటమి నేతలు నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బీద గిరిధర్, బిజెపి బివోటి మెంబర్, రాష్ట్ర కార్యదర్శి కందుకూరి వెంకట సత్యనారాయణలు శుక్రవారం సందర్శించారు. ప్రభుత్వాసుపత్రిలో ప్రజలకు అందుతున్న సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. రక్త పరీక్షలు, ఎక్స్‌రేలకు సంబంధించిన ల్యాబ్‌లను, పనిచేస్తున్న విధానాన్ని పరిశీలించారు. వైద్యులు, నర్సులకు సమయానికి వస్తున్నారా లేదా అని రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రధాన వైద్యులు కె.వెంకటేశ్వరరావు చేస్తున్న సేవలను కొనియాడారు. ఆసుపత్రిలో మరిన్ని సేవలందించి ప్రజలు మన్ననలు పొందాలని సిబ్బందిని సూచించారు. కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కత్తుల కిరణ్‌నాయుడు, బిజెపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ సి.వి.సి.సత్యం, అల్లూరు మండల టిడిపి అధ్యక్షులు బండి శ్రీనివాసులరెడ్డి, బిజెపి ప్రధాన కార్యదర్శి కృష్ణమోహన్, కిసాన్ మోర్చ కార్యదర్శి మల్లికార్జున సింగ్, సిద్దా రమణయ్య, ఆసుపత్రి సిబ్బంది, టిడిపి,బిజెపి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ని కలిసిన బిజెపి రాష్ట్రష ప్రధాన కార్యదర్శి బైరి శ్రీనివాస్



**నెల్లూరు అర్బన్,జూలై5,ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ఆనంద్ ఐఏఎస్‌కి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి బైరి శ్రీనివాస్. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రధాన సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందన్నారు. బిజెపి కావలి మండల అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి జరుగుమల్లి జయకుమార్, మండల ఉపాధ్యక్షులు కిషోర్‌కుమార్,గుర్రం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ఈవో సెల్వి సరెండర్

**నెల్లూరు అర్బన్,జూలై5,ప్రభాతవార్త :** ఎస్సీ కార్పొరేషన్ ఈవో పిటి సెల్వినీ సస్పెండ్ చేసిన ఉన్నతాధికారులు అలాగే ఎస్సీ కార్పొరేషన్ ఈవో పిటి సెల్వినీ సస్పెండ్ చేసిన ఉన్నతాధికారులు.అలాగే ఎస్సీ కార్పొరేషన్‌లో కొన్ని పదోన్నతుల నియామకాలను నిబంధనలకు విరుద్ధంగా చేపట్టారని కూడా ఉన్నతాధికారులకు ఫిర్యాదు అందింది.దీనిపై గత కలెక్టర్ కూడా విచారణ జరిపి నివేదికను అందజేసినట్లు సమాచారం.

## ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ



**సైదాపురం, జులై 5, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురంలో ఉన్న ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ శాఖాధికారిణి పచ్చా హైమావతి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎరువులకు సంబంధించి నిల్వ స్టాక్ రిజిష్టర్లు, బిల్ బుక్స్, ఓఫాంమ్స్, అలాగే పురుగు మందులకు సంబంధించిన పీసీలను తనిఖీ చేసి ఎరువు నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువుల దుకాణాలకు సంబంధించి రిజిష్టర్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని రైతులకు నాణ్యమైన ఎరువులను అందించాలని ఎవరైనా నాశిరకం ఎరువులు రైతులకు ఇస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



సైదాపురం, జులై 5, ప్రభాతవార్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది రోగులను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని డివిజన్ ఫోగ్రాం, ఎఫ్ టీసీ జిల్లా నోడల్ అధికారి పీఎల్ దయాకర్ హెచ్చరించారు. సైదాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని వసతులను, చుట్టు పక్కల పరిసరాలను పరిశీలించి హాజరు పట్టికలను రోగులు, సిబ్బంది దిన చర్య డైరీలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం వైద్యాధికారులతో, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక్క రిజిష్టర్ కూడా సరిగ్గా లేదని వైద్యాధికారుల అడ్మినిస్ట్రేషన్ సరిగ్గా చేయడం లేదని సెక్టార్ మీటింగ్‌కు సంబంధించి రిపోర్ట్‌లు లేవని వైద్యులు నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎవరైనా ఉద్యోగం నచ్చకపోతే వెళ్ళిపోవచ్చని అన్నారు. ముఖ్యంగా ఆరోగ్య కేంద్రానికి వివిధ అనారోగ్యానికి గురై వచ్చే రోగులకు వైద్యాధికారులు అందుబాటులో ఉంటూ మంచి వైద్యం అందించాలని తెలిపారు. ఆయన వెంట డాక్టర్ శ్రావణి, సూపర్‌వైజర్లు, సిబ్బంది ఉన్నారు.

**వైద్యాధికారిపై గ్రామస్తులు ఫిర్యాదు:** ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించే వైద్యాధికారిణి శ్రావణి వైద్యం కోసం వచ్చే రోగులకు సరైన వైద్యం అందించకుండా దురుసుగా మాట్లాడుతుందని దీంతో వైద్యం సరిగ్గా అందడం లేదని నిరంజన్ అనే వ్యక్తి దయాకర్‌రావుకు ఫిర్యాదు చేశారు. ఇక్కడ రోగులకు సరైన వైద్యం అందడం లేదని వైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలని అతను ఫిర్యాదు చేశాడు.

## నీతు రాజు మృతదేహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు, జులై 5, ప్రబాతవార్త – వైద్యం** మృతదేహాన్ని తెలుగుదేశం పార్టీ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పరిశీలించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త నీతూ రాజ్ హత్య సంచలనం కలిగిస్తోంది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డిని గెలిపించాలన్న కోరికతో నీతూ రాజ్ స్థానిక రామకోటయ్య నగర్ 30 డివిజన్‌లో నిరంతరం పనిచేశారు. క్రియాశీలకమైన కార్యకర్త హత్యకు గురి కావడంతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నెల్లూరు ప్రభుత్వ హాస్పిటల్లో నీతూ రాజు తల్లిదండ్రులకు బంధువులకు ధైర్యం చెప్పారు. తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో నీతురాజు క్రియాశీలకంగా పాల్గొంటున్నాడని, ఈ హత్య వెనకాల స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతల హస్తం ఉందని పలువురు నీతూ రాజు సన్నిహితులు, బంధువులు, స్థానిక టిడిపి నేతలు ఆరోపిస్తున్నారు. ఇదే విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్త నీతూ రాజ్ హత్యకు గురికావడంతో కోటంరెడ్డి చలించిపోయారు. బాధిత కుటుంబానికి న్యాయం చేసేందుకు తన వంతుగా ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన మంత్రి నారాయణ



**నెల్లూరు, జులై 5, ప్రబాతవార్త – వైద్యం** తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ భేటి అయ్యారు. నగరంలోని కెవిఆర్ పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డిని మంత్రి నారాయణ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణకి ఎమ్మెల్యే స్వాగతం పలికి శలువాలతో సత్కరించారు. అనంతరం మంత్రి నారాయణతో పలు విషయాలను శ్రీధర్ రెడ్డి చర్చిం చారు. త్వరలో జరగనున్న నెల్లూరు బారా షహీద్ రొట్టెల పండుగ పై సుదీర్ఘంగా చర్చించారు. మంత్రి వెంట డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, పలువురు కార్పొరేటర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అజీజ్‌తో భేటీ అయిన నారాయణ



**నెల్లూరు, జులై 5, ప్రభాతవార్త – వైద్యం** తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్‌తో రాష్ట్ర పురపాలక, పట్టణా భివృద్ధి శాఖామంత్రి పొంగూరు నారాయణ శుక్రవారం భేటీ అయ్యారు. నగరంలోని హరినాథపురంలో ఉన్న అబ్దుల్ అజీజ్ నివాసానికి మంత్రి నారాయణ చేరుకని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నా రాయ ణని అజీజ్, ఆయన సోదరుడు, అబ్దుల్ జలీల్‌లు శాలువాతో సత్కరించారు. అనంతరం పలు విష యాలపై అజీజ్, నారాయణలు సుదీర్ఘంగా చర్చించారు. ఈ భేటీలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పిటిసి ముప్పాళ్ల విజేత, నగర అధ్యక్షుడు మామిడాల మధు, టిడిపి ముఖ్య నేతలు ఉన్నారు.

## మంత్రి ఆనంని మర్యాదపూర్వకంగా కలిసిన గిరిధర్ రెడ్డి



**నెల్లూరు, జులై 5, ప్రబాతవార్త – వైద్యం** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో టిడిపి నేత కోటం రెడ్డి గిరిధర్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. నెల్లూరు రూరల్‌కు సంబంధించి పలు అభివృద్ధి కార్యాక్రమాల గురించి ఆయనతో చర్చించారు.

## ఎమ్మెల్యేని కలిసిన ఏపిఎన్‌జిఓ అసోసియేషన్ సభ్యులు



**పొదలకూరు, జులై 5, ప్రభాతవార్త** పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంకి మొదటిసారిగా విచ్చేసిన సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని పొదలకూరు తాలుకా ఏపిఎన్‌జిఓ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఏపి ఎన్‌జిఓ అసోసియేషన్ అధ్యక్షులు కె. శ్రీనివాసులు, కార్యదర్శి ఎన్. చిరంజీవులు, కోశాధికారి కె. కామాక్షమ్మ, కార్యవర్గ సభ్యులు, క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు పి. అంకయ్య, కార్యదర్శి బి. ప్రవీణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

## జగన్ పై కేసు నమోదు చేయాలి



**నెల్లూరు, జులై 5, ప్రబాతవార్త – వైద్యం** వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పగల గొట్టాడని అందులో తప్పేముందని అన్న మాటని సుమోటోగా తీసుకుని జగన్ పై తక్షణమే కేసు నమోదు చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని టిడిపి జిల్లా కేంద్ర కార్యాలయంలో శ్రీనివాసులు రెడ్డి విలేకరఉల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఐదేళ్లుగా అడ్డగోలుగా దోచుకున్న జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు పై విమర్శలు చేయడం సిగ్గుచేటని శ్రీనివాసులు రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు పై విమర్శలు చేయడం సిగ్గుచేటని శ్రీనివాసులు రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన జగన్మోహన్ రెడ్డి కాదని 11 సీట్లకే పరిమితమైన లెవన్ (తెలుగులో 11 అర్థం) రెడ్డి అంటూ కొత్త పేరు పెట్టారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను మొదటి నెల నుంచే చంద్రబాబు అమలు చేస్తున్నారని వెల్లడించారు. ఈవీఎంలను ధ్వంసం చేసిన క్రిమినల్‌ని పరామర్శించేందుకు జగన్మోహన్ రెడ్డి 25 లక్షల రూపాయిల ఖర్చు పెట్టుకుని నెల్లూరుకు వచ్చారని విమర్శించారు. అవినీతి పరుడు, క్రిమినల్‌గా ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పరామర్శించడానికి ఆయన ఏమన్నా స్వాతంత్ర సమరయోధుడా అంటూ ప్రశ్నించారు. త్వరలో జగన్మోహన్ ంరెడ్డి జైలుకెళ్తాడని ముందే గ్రహించి నెల్లూరు సెంట్రల్ జైల్లో వసతులు చూసేందుకు జగన్ వచ్చాడంటూ ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని లెవన్ రెడ్డి సర్వనాశనం చేశాడు అంటూ కోటం రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆర్థిక వ్యవస్థను అస్తవ్యవస్థము చేసాడని మండి పడ్డారు. జగన్ ఆర్థిక ఉగ్రవాది కాబట్టే ఆయన కళ్ళకి పిన్నెలి రామకృష్ణ రెడ్డి మంచోడుగా కనిపిస్తున్నాడని అన్నారు. పరిపాలన చేతగాని జగన్ సమర్థత కల్గిన చంద్రబాబు పై విమర్శిలు చెయ్యడం సిగ్గు చేటు అన్నారు. తనను కారుతో గుద్దించి హత్య చేయ్యాలనుకున్నది మీ పార్టీ ఎమ్మెల్యే కాదా అని ప్రశ్నించారు. జగన్ బతుకు ఏంటో ఎన్నికల్లో తెలిసిపోయిందన్నారు. టిడిపి ప్రభుత్వం దృష్టి పెట్టి ఉంటే జగన్ నెల్లూరులో అడుగు పెట్టగలరా అని ప్రశ్నించారు. చంద్రబాబు, లోకేష్, బాలయ్య బాబులను చూసి జగన్ భయపడి, వణికి పోతున్నాడని ఎద్దేవా చేసారు. జైలు ముందు జగన్ చేసిన వ్యాఖ్యలపై ఎన్నికల సంఘం సుమోటోగా కేసులు నమోదు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ మామిడల మధు, పిట్టి సత్యనాగేశ్వర్ రావు, కువ్వారపు బాలాజీ, పసుపులేటి మల్లికార్జున్, ప్రశాంత్, మహేంద్ర రెడ్డి, సుభాన్ బాష, బ్రమానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి మూడు చక్రాల స్కూటీని వితరణ చేసిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, జులై 5 ప్రభాతవార్త** దివ్యాంగుడు చలంచర్ల ప్రసాద్‌కు మూడు చక్రాల స్కూటీని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి (కావ్య కృష్ణారెడ్డి) ఆయన స్వీయ నిధులతో అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే కావ్య మాట్లాడారు. కావలి రూరల్ మండలం రుద్రకోట ఎస్టీ కాలనీకి చెందిన దివ్యాంగుడు చలంచర్ల ప్రసాద్‌కు ఎన్నికల సమయంలో స్కూటీ తీసి ఇస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఎస్టీ కాలనీకి వెళ్లినప్పుడు ఈ దివ్యాంగుడు పరిస్థితి దయనీయంగా వుండటంతో మూడు చక్రాల స్కూటీ అందజేస్తానని జీవితం సుఖంగా వుంటుందని చెప్పడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తన స్వీయ నిధులతో తన కార్యాలయం వద్ద స్కూటీని అందజేయడం జరిగిందన్నారు. తనకెంతో సంతోషంగా వుందన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్‌చౌదరి, రుద్రకోట టిడిపి నేతలు డి. తిరుమల, వల్లెపు బాలకోటేశ్వరరావు పాల్గొన్నారు.

## నారాయణ ఇంగ్లీషుమీడియం స్కూల్ నేతృత్వంలో వన మహోత్సవం




బుచ్చి జులై 5 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని నారాయణ ఇంగ్లీషు మీడియం హై స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్దులు వనమహోత్సవ కార్యక్రమాన్ని (అటవీపండుగ) నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిఫాల్ షేక్ ఇస్మాయిల్ వన మహోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతు ప్రతి ఏటా జులై నెలలో 5 వ తేది నారాయణ స్కూల్ యాజమాన్యం ఆదేశానుసారం ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నారాయణ విద్యా సంస్దల జిఎం విజయబాస్కర్‌రెడ్డి, ఎజిఎం కె. రవివర్మ సూచనల మేరకు ఈకార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. నర్సరీ నుండి పదోతరగతి విద్యార్దులు మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందని చెప్పారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చునని తెలిపారు. భూతాపాన్ని తగ్గించు కోవచ్చునని అన్నారు. ఈవిషయాన్ని విద్యార్దులలో ప్రజలలో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎఒ కృష్ణమోహన్, వైస్ ప్రిన్సిఫల్ సుహాసిని, కీర్తి, పదోతరగతి ఇన్‌చార్జి ప్రవీణ్, అకడమిక్ డీన్ రాజశేఖర్ ఉపాధ్యాయ బృందం పాల్గోన్నట్లు ఆయన తెలిపారు.

## పందుల పెంపకం దారులకు కమీషనర్ హెచ్చరిక



**బుచ్చి జులై 5 ప్రభాతవార్త :** బుచ్చి నగరంలో విచ్చలవిడిగా వున్న పందుల స్వైర విహారాం నుండి విముక్తి చేయడానికి నగర కమీషనర రమణబాబు పందుల యజమానులతో చర్చించారు. పందులు విచ్చల విడిగా నగరంలో వదిలి వేయడం వల్ల పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దీనిపైన ఫిర్యాదు అందిందని చెప్పారు. పందుల వల్ల వివిధ రకాల వ్యాధులు కూడా వస్తున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పందుల ఆసుపత్రుల వద్ద, వివిధ పాఠశాలల వద్ద జనసంచార ప్రదేశాలలో, మత ప్రాంగణల్లో విచ్చలవిడిగా తిరిగితే ప్రజలకు ఎంతో ఇబ్బంది అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయేది వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. వచ్చే రెండు నెలలో పందుల వల్ల చాలా ఇబ్బంది అని పందులు గ్రామంలో తిరిగితే కఠిన చర్యలు తప్పవని కమీషనర్ హెచ్చరించారు.

## కలెక్టర్ సన్మానించిన జనసేన నేత



**కోవూరు, జులై 5 ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఓ. ఆనంద్‌ను కోవూరు నియోజకవర్గ జనసేన నేత సీహెచ్ శ్రీనివాసులురెడ్డి శుక్రవారం కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛంతో అభినందించారు.

## వేడుకగాఅచ్చమాంబకళ్యాణోత్సవం



మర్రిపాడు, జులై 5, ప్రభాతవార్త :మర్రిపాడు మండలం మాల్‌చెరువుల్లో వెలసియున్న అచ్చమాంబ కళ్యాణోత్సవం శుక్రవారం ఘనంగా జరి గింది. అచ్చమాంబ తిరునాళ్ళ సందర్భంగా అచ్చమాంబ– వెంగయ్య నాయుడు కళ్యాణమహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈమహోత్సవానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధికసంఖ్యలో హాజరై కన్నుల పండువగా కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించారు. ఈ మ హోత్సవానికి చుంచులూరుకు చెందిన తంగేటిపల్లి శ్రీనివాసులు –శ్రీకళ దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

## పొదలకూరు ఆసుపత్రిలో మరిన్ని వసతులు



**పొదలకూరు, జులై 5, ప్రభాతవార్త** పొదలకూరు ఆసుపత్రిలో మరిన్ని వసతులు కల్పిస్తామని డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య రంగానికి సంబంధించిన అన్ని సమస్యలను మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఐదు మండలాలకు కూడలిగా ఉన్న పొదలకూరులోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రతి నెలా వేలాది మంది ఇక్కడ వైద్య సేవలను సద్వినియోగం చేసుకుంటుండటం శుభపరిణామం అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఆసుపత్రిలో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. డయాలసీస్ సేవల కోసం ఈ ప్రాంత ప్రజలు వ్యయ ప్రయాసలకు ఓర్చి నెల్లూరుకు వెళ్తున్న విషయం నా దృష్టికి వచ్చిందన్నారు. పొదలకూరు ఆసుపత్రిలోనే డయాలసీస్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపడుతామన్నారు. మహ్మదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం పనులకు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతోనూ సమీక్ష నిర్వహించి అవసరాలను తెలుసుకుంటామని చెప్పారు. ప్రతి సమస్య పై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో చర్చించి ఆసుపత్రిల్లో ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో వ్యవస్థలన్నీ కుప్పకూలిపోయాయి. జిల్లాలోని ప్రజా ప్రతినిధులందరం కలిసి అన్ని సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలోని పరిస్థితులను గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రమిస్తున్నారన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన కమీషనర్ రమణబాబు



**బుచ్చి జులై 5 ప్రభాతవార్త** జిల్లాకు నూతనంగా వచ్చిన జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్‌ను శుక్రవారం బుచ్చిరెడ్డిపాళెం కమీషనర్ రమణబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపాల్టీకి సంబందించిన పలు అంశాలపైన జిల్లా కలెక్టర్‌కు రమణబాబు వివరించారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లాను కలిసిన కావలి టిడిపి నేత గుండ్లపల్లి



**కావలి, జులై 5 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును గాజువాకలోని ఆయన నివాసంలో కావలి టిడిపి సీనియర్ నేత గుండ్లపల్లి మురళీయాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కొద్దిసేపు వారిద్దరికి వున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పల్లా శ్రీనివాసరావును దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి ఆలింగనం చేసుకున్నారు. కొంతసేపు ఇద్దరు కలిసి ముచ్చటించుకున్నారు. అనంతరం మురళి మాట్లాడారు. మా అన్న బిసిల సింహస్వప్నం పల్లా శ్రీనివాసరావు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నిక కావడం ఎంతో సంతోషంగా వుందన్నారు. సమర్ధుడైన నాయకుడును ఎన్నిక చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌బాబులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింతగా బలోపేతమవుతుందని తెలిపారు. తామంతా అంకితభావంతో పార్టీ కోసం పనిచేస్తామని గుండ్లపల్లి తెలిపారు.

## ఎంఎస్ఆర్‌లో ముగిసిన శిక్షణా తరగతులు



**కావలి, జులై 5 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమి, నాంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8 రోజుల పాటు విద్యార్థులకు నిర్వహించిన ఎంప్లాయిబులిటీ స్కిల్స్ శిక్షణా కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు అవసరమైన సాఫ్ట్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై ట్రైనర్ హరికుమార్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఎంఎస్ఆర్ కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ కళాశాలలో విద్యార్థులకు ఇటువంటి ఉచిత శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ కళాశాల లక్ష్యమన్నారు.

## కలెక్టర్‌ని కలిసిన పట్టాభి



నెల్లూరు అర్బన్, జులై5, ప్రభాతవార్త నెల్లూరు జిల్లా నూతన కలెక్టర్‌గా నియమితులైన ఓ. ఆనంద్ ఐఏఎస్‌ని మర్యాదపూర్వకంగా తెలుగుదేశం పార్టీ నాయకులు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో కలిశారు. అనంతరం జిల్లాలోని పలు సమస్యలను గురించి చర్చించారు.

## 10లక్షలతో పోస్టుమాస్టర్ పరార్ పరార్



**ఉదయగిరి, జులై5, ప్రభాతవార్త** ఉదయగిరి మండలం పుల్లాయపల్లి బ్రాంచ్ పోస్టు ఆఫీస్‌లో బ్రాంచ్ మేనేజర్ తన చేతివాటం చూపించి లబ్ధిదారుల ఖాతాల్లో నుండి 10లక్షల రూపాయల నగదు దోచుకున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. పుల్లయ్య పల్లికి చెందిన గ్రామస్తులు పోస్ట్ ఆఫీస్ ఖాతాల్లో నగదును జమచేసుకోగా అకౌంట్‌కి ఆధార్‌నెంబర్ లింక్ కాలేదని లబ్ధిదారుల నుండి వేలిముద్రలను సేకరించిన నాయబ్‌రసూల్ వారి ఖాతాల్లో నుండి నగదును డ్రా చేసినట్లు లబ్ధిదారులు చేపట్టారు. ఉదయగిరిలోని మెయిన్ పోస్ట్ ఆఫీస్ ఎదురుగా సిపిఎం నాయకులు కాకు వెంకటయ్య ఆధ్వర్యంలో బాధితులు ధర్నాకు దిగారు. వెంటనే నాయబ్‌రసూల్‌ను అరెస్టు చేసి అతను దొంగలించిన డబ్బును తిరిగి లబ్ధిదారులకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ఉదయగిరి ప్రధానపోస్టు కార్యాలయం ఎదుట బాధితులు ఆందోళనను తీవ్రతరం చేశారు. అనంతరం సంబంధిత అధికారుల మీద ఫిర్యాదు చేసిన బాధితులు తగిన న్యాయం చేయాలని పోలీసులను కోరారు. లబ్ధిదారుల అకౌంట్లో నుండి అమౌంటువిత్‌డ్రా అవ్వగానే ఫోన్లకు మేసేజ్ రావాల్సి ఉండగా అలాంటివి ఏమి జరగకుండా తగిన ఏర్పాట్లు చేసుకుని పక్కా ప్రణాళిక ప్రకారమే బ్రాంచ్ మేనేజర్ నాయబ్‌రసూల్ లబ్ధిదారుల సొమ్మును దోచుకున్నాడని బాధితులు ఆరోపించారు.

## మోటార్ సైకిళ్ల దొంగ అరెస్టు




**నెల్లూరు క్రైం, జులై 5, ప్రభాతవార్త** జల్సాలకు అలవాటు పడి చెడు వ్యసనాలకు బానిసై నగరంతో పాటు ఇతర ప్రాంతాల్లో మోటార్ సైకిళ్లను చోరీ చేస్తున్న నిందితుడుని దర్గామిట్ట పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను నెల్లూరు నగర డిఎస్పి శ్రీనివా సరెడ్డి శుక్రవారం స్థానిక ఉమేష్ చంద్ర సమావేశ మందిరంలో చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. సమాచారం మేరకు మనుబోలు మండలం పిడూరు గ్రామానికి చెందిన ఎలాంటి మురళి మోటర్ సైకిళ్లను చోరి చేయడంలో సిద్ధహస్తుడు. ఇటీవల నెల్లూరుతో పాటు ఇతర ప్రాంతాల్లో మోటార్ సైకిళ్ల చోరికి గురవుతున్న వైనం పై పోలీసులకు ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ క్రమంలో దుర్గా మిట్ట సిఐ షేక్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ ఆధ్వర్యంలో సిబ్బంది నిఘా ఉంచి తప్పించుకు తిరుగుతున్న నిందితుడిని శుక్రవారం పట్టుకున్నారు. దాని వద్ద నుండి సుమారు రూ. 3 లక్షలు విలువచేసే 9 మోటర్ సైకిల్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ప్రతిభ చూపిన దర్గామిట్ట ఎస్ఐతో పాటు ఇతర క్రైమ్ సిబ్బందిని ఇన్చార్జి ఎస్పి సిహెచ్ సౌజన్య అభినందించారు.